విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 07 డిసెంబరు, 2025 4 పేజీలు

అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం భావి తరాలకు ఆదర్శం కావాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొడవలూరులో ఆమె రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూభారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది లాంటి రాజ్యాంగ రచనలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమన్నారు. స్వేచ్ఛ, సమానత్వం సాధన కోసం అంబేద్కర్ చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి బాబాసాహెబ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యేఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు తహసీల్దారు స్ఫూర్తిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్‌తో రెండు మండలాలు సముద్రంగా మారాయి: సోమిరెడ్డి

విశాలాంధ్ర:-మనుబోలు : దిత్వ తుఫాన్ తో వెంకటాచలం, మనుబోలు మండలంలోని గ్రామాలు సముద్రంగా మారిపోయాయని పొలాలే ఎక్కడ కనిపించలేదని సర్వేపల్లి శాసన సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మనుబోలు మండలంలోని ముంపు గ్రామాలైన కొలనుకుదురు కట్టువపల్లి పిడుగురు పాలెం వెంకన్నపాలెం బద్దెవోలు గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలమ్మ పాలెం వద్ద బ్రిడ్జిని మంజూరు చేయిస్తే ఓ పెద్దమనిషి ఆపి వేశాడని అన్నారు. కండలేరు మీద పోర్టు కంపెనీ వంతెన ను నిర్మించిందని అది సక్రమంగా కట్టలేదన్నారు. డ్రైనేజ్ సిస్టమును గత రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వైసీపీ నాయకులు 40 లక్షలతో పనులు చేసినట్లు చూపించి పూడికలు తీయలేదు అన్నారు.దీని వల్ల ఇలా జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి మండలాధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, వద్దినేని మస్తాన్ నాయుడు, నిఖిల్ రెడ్డి ,సునీల్ కుమార్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి ,సాని వెంకటరమణయ్య , శివుడు రాజా గౌడ్, వెడిచర్ల వెంకటరమణారెడ్డి, దండు చంద్రశేఖర్ రెడ్డి, ఎంట్రపాటి మహేంద్ర, మల్లికార్జున్ రెడ్డి, రాజేంద్ర రెడ్డి, అల్లా భాష,హనుమంత నాయుడు, జితేంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం 53వ డివిజన్లో పట్టాల పండుగ అని మంత్రి నారాయణ అన్నారు. ఈ ప్రాంతంలో గిరిజనుల దశాబ్దాల కలను నెరవేరుస్తూ శాశ్వత పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇళ్లు లేని పేదలకు ఇంటి పట్టాలు, పిఎంఎవై 2.0లో నూతనంగా ఇళ్లు మంజూరు పత్రాలను అంద చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం మొదటి నుంచి పేద బడుగు బలహీన వర్గాలు గిరిజనుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలని లక్ష్యంతోనే పనిచేస్తుందని ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్నా వీరి కలలు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని మంత్రి అన్నారు సిటీలో 53, 54 డివిజన్లలోనే పేదలు ఎక్కువగా వుంటారు... వీరందరికి అండగా వుండటం నా బాధ్యత భగత్ సింగ్ కాలనీలో

2లో

తుఫాన్‌కు దెబ్బతిన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు మండలంలో ఇటీవల దిత్వా తుపాను వల్ల దెబ్బతిన్న నారుమడులు నాటిన వరి పంటను మరియు జొన్న పంటను నెల్లూరు జిల్లా కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త లలిత శివ జ్యోతి శనివారం పరిశీలించారు. మండలంలోని మహమ్మదాపురం, తాటిపర్తి, నల్ల పాలెం,పొదలకూరు లలో పరిశీలిం చారు. పొలాల్లో నారుమడులలో నిల్వ ఉన్న నీటిని ముందుగా బయటకు పంపాలని,తరువాత ఎకరా నారుమడి 1 కేజీ యూరియా ,1 కేజీ పోటాష్ ను బస్టర్ డోస్‌గా ఇవ్వాలని సూచించారు.ఇలా ఇవ్వటం వలన నారు త్వరగా పెరుగుటకు వీలు కలుగుతుందన్నారు. అలాగే నాటిన వరి పొలంలో నీటి నిల్వను తగ్గించి ఎకరా వరి పంటకు 20 కేజీల యూరియా, మరియు 20 కేజీల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను బస్టర్ డోస్ గా వేసుకోవాలన్నారు .అలాగే కర్బండిజం 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవటం వలన ఆకు మచ్చ నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ , పొదలకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త వి.సురేఖ ,జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రామ మోహన్ ,వ్యవసాయ విస్తరణ అధికారి బి.రాజ మోహన్ రెడ్డి,ఏడుకొండలు నాయక్,వి ఎవి గోవర్ధన్,సురేంద్ర,ఇంద్రజ, రైతులు తురక బాలయ్య ,రమణయ్య,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీలో
అక్రమాలకు పాల్పడితే చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో రైతుల అవసరాల మేరకు యూరియాను సరఫరా చేయాలని, యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శనివారం కలెక్టరేట్ నుంచిజిల్లాలోని ఎంపిడివోలు, తహశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులతో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణితో కలిసి కలెక్టర్ వీడియో కానారేన్సు నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీలో ఎవరైనా సరే అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీల ద్వారా అవసరమైన యూరియాను రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. బహిరంగ మార్కెట్‌లోని ఏజెన్సీల్లో అదనంగా యూరియా నిల్వలు చేయడం, అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తిస్తే కేసుల నమోదు చేస్తామన్నారు. విజిలెన్స్, ఇంటలిజెన్స్ అధికారులు నిరంతరం నిఘా వుంచాలని ఆదేశించారు.వ్యవసాయఅధికారులు,తహశీల్దార్లు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. రైతులకు కావాల్సినఎరువులు, పురుగుమందులు అన్నింటిని సకాలంలో అందించడమే ప్రధానలక్ష్యంగాపనిచేయాలని సూచించారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సాదా బైనామా సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను పూర్తిగా అర్థం చేసుకుని సాదాబైనామా భూముల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ హిమాన్షుశుక్ల ఆదేశించారు. ఈ మేరకు వీడియో సమావేశంలో సాదాబైనామా భూముల విషయమై తహశీల్దార్లతో కలెక్టర్ చర్చించారు. క్షేత్రస్థాయిలో విచారించి, వీలైనంత వరకు హక్కుదారులకు న్యాయం జరిగేలా సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వున్నాయన్న కలెక్టర్, సంక్రాంతి తర్వాత రెవెన్యూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులందరూ ఒక గ్రామాన్ని టార్గెట్ చేసుకుని ఈనెలాఖరులోగా

2లో

కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న
అంబేద్కర్ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలనిసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా రామ కోటయ్య భవన్లో గల ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు వీ రామరాజు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్యలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు ఆయన రచించిన రాజ్యాంగం తోనే ఇవాళ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని అది కూడా ఇష్టం లేని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని రాజ్యాంగం ఉంటే బడుగు బలహీన వర్గాలు చైతన్యవంతలై బాగా బతకడం ఇష్టం లేని మోడీ ప్రభుత్వం

2

ఏడిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-కలువాయి : భారత రాజ్యాంగ నిర్మాత ఆధునిక భారతదేశ బుద్ధుడు డా"బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఏడిపిఎస్ ఆధ్వర్యంలో కలువాయి బస్టాండ్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి పౌరుడు పాటించాలని అంబేద్కర్ మార్గంలో భావిభారత పౌరులు అందరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసయ్య తిరుమలయ్య నాగేశ్వరరావు శ్రీనివాసులు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవ్ కలువాయి- సేవ్ నెల్లూరు తిరుపతి వద్దు-నెల్లూరు ముద్దు

కలువాయి మండలాన్ని గూడూరు డివిజన్ తిరుపతిజిల్లా లో కలపవద్దని ఆత్మకూరు డివిజన్ నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని కలువాయి మండల ప్రజలు చేస్తున్నటువంటి ఉద్యమానికి ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడిపిఎస్నిజమాల ప్రసాద్ మద్దతు తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేసి తీసుకోవాలని తెలిపారు.

అంబేద్కర్ వర్ధంతికి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర -రాపూరు: డాక్టర్ బిఆర్అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు ఆదేశా లమేరకు రాపూరులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బీజేపీ మండల నాయకులు ఘనంగా నివాళ్లు అర్పిం చారు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పరిచిన పంచక్షేత్రాలు అవి అంబేద్కర్ జన్మించిన ప్రదేశం, రాజాగృహా ముంబై అంబేద్కర్ ఇల్లు, మహారా ష్ట్ర నాగపూర్ లోని దీక్షా స్థలం, ఢిల్లీ లోని నిర్యాన స్థలం, లండన్ లోని అయన నివసించిన ఇల్లు, వీటిని ప్రతి ఒక్కరు దర్శించాలని కోరారు. ఈ సందర్భంగా రాపూరు లోని ఆగి ర్తి కట్ట బడి లో పేదవారికి పలకలు, నోట్ బుక్స్ పంచిపెట్టినారు,ఈకార్య క్రమం లో మండల బీజేపీ అధ్యక్షు లు దూదల పెంచలయ్య, ప్రధాన కార్యదర్శులు తిక్కమనేని వెంకటర త్నం నాయుడు, మనుబోలు శివ ప్రసాద్, ఉపాధ్యక్షులు మాదిరెడ్డి, ఆది రెడ్డి, తిరుపతి జనార్దన్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సమర్థ జయ సింహ మండలనాయకులు ఎలికం టి ప్రదీప్ రెడ్డి,వానదయాకర్, వంగ పాటి పెంచలయ్య పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఇంటూరి

విశాలాంధ్ర-లింగసముద్రం: లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామ సచివాల యాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, సిబ్బంది డ్యూటీలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చిన అర్జీలు, వాటి వివరాలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారికి సూచించారు. పనుల కోసం ప్రజలను పదేపదే తిప్పుకోకుండా, వాటి పరిష్కారాల గురించి బాధ్యతగా పనిచేయాలని అన్నారు. సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రజల నుంచి చిన్న ఫిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంకా సచివాలయ పరిధిలో అమలవుతున్న పథకాలు, పెండింగ్ అర్జీలపై సిబ్బందితో చర్చించారు.

గిరిజమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర:-మనుబోలు:మనుబోలు మండలం కోలనకుదురు అరుంధతి వాడ కు చెందిన గిరిజమ్మ జ్వరంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి ఆసుపత్రికి వెళ్లే క్రమంలో వెంకన్నపాలెం వద్ద వరద ప్రవాహం దాటడానికి సమయం పట్టడంతో తనువు చాలిం చింది. ఈ సమాచారాన్ని శనివారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజమ్మ కుటుం బాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తుందని భరోసా కల్పించారు. వరద ప్రవాహం వల్ల సమ యానికి ఆసుపత్రికి తీసుకు వెళ్లలేకపోవడం వల్లనే ఆమె ప్రాణాలు విడిచిందని బంధు వులు ఆరోపిస్తున్నారు. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూలీ నాలి చేసుకొని జీవనం సాగించే గిరిజమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు విద్యార్థులు క్రమశిక్షణ కలిగి చదువుకోవడం వల్ల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు వస్తుందని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సన్నారెడ్డి కల్పనారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని డ పంచాయ తీలోని ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావే శానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశం సందర్భంగా విద్యార్థులు ఆయా తరగతుల్లో సాధించిన మార్కుల ఆధారంగా, అలాగే ఆటల పోటీల ద్వారా గెలుపొందిన వారికి ఆమె బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ ఛైర్మన్ కల్పన, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, టిడిపి కార్యకర్తలు చిన్న, రామచంద్రయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

10న కోవూరులో సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కోవూరు నియోజకవర్గంలోని మౌలిక వసతుల సదుపాయాల కోసం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఈనెల 10వ తేదీన కోవూరులో సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని కోవూరు పంచాయతీ పరిధిలోని 14 వ వార్డు అయిన రామ్నాథ్ పురానికి సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్యదర్శి సంఘం ప్రతినిధి బృందం ఆ గ్రామానికి వెళ్లి గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ అదేవిధంగా గ్రామానికి ఆనుకొని పోతున్న వేగూరు కాలువలను పరిశీలించి అక్కడ సమస్యలను స్థానిక ప్రజలతో కలిసి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా చిన్నపాటి వర్షానికి రోడ్లులో నీళ్లు నిలబడి ఇళ్ళల్లోకి వస్తున్నాయ ని దీనికి రోడ్లుల లో నీళ్లు నిలబడకుండా మట్టితోలించాలని గ్రామస్తులు కోరారు అదేవిధంగా గ్రామానికి అనుకొని పోతున్న వేగూరు కాలువకి మూడు అడుగుల ఎత్తు గోడ కట్టించడం ద్వారా మా గ్రామంలోకి ఆ కాలువ నీళ్లు లేకుండా ఉంటుందని స్థానికులు తెలిపారు సమస్యలపై అక్కడి నుండే అధికారులతో మాట్లాడడం జరిగిందని త్వరలో ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారని సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్థానికులకు తెలిపారు.. అదేవిధంగా కొవ్వు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నెలకొన్న మౌలిక వసతులు కల్పన సాధన కోసం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై అదేవిధంగా పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ నెల 10వ తేదీన కోవూరులో సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా గ్రామాల వారీగా సమస్యలతో కూడిన అర్జీలను తీసుకురావడం ద్వారా ఆ సమస్యల తో కూడిన అర్జీలను అధికారులకు సమర్పించి త్వరితగతిన మన సమస్యలను పరిష్కారం చేసుకోవడానికి వీలవుతుందని ఆ విధంగా అన్ని గ్రామాల ప్రజలు అర్జీలు తీసుకురావాలని తెలియజేయడం జరిగింది పై కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి కామేశ్వరరావు ప్రజానాట్యమండల జిల్లా అధ్యక్షుడు గుది విజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి తల్లు సీనయ్య లక్ష్మయ్య స్థానికులు పి శ్రీనివాసులు విజయమ్మ రమణమ్మ మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీనరసింహుని సేవలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం మాలకొండపై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలంటూ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు. అంతకుముందు పండితులు, అధికారులు నాగేశ్వరరావు కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధానంగా అన్నప్రసాదం తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేసి పదార్థాల నాణ్యత పరిశీలించారు. రుచి, శు చిగా ఉండేలా పదార్థాలు తయారు చేయాలని, వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు పదేపదే సూచించారు. అన్న ప్రసాద విషయంలో భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తే ఊరుకునేది లేదని సుతిమెత్తగా హెచ్చరించారు. క్యూలైన్లో భక్తులతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ, మాలకొండపై ఏర్పాట్లు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా దర్శన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా కొండపై పలు ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్, నేటి వారి పల్లి మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ శ్రీనివాసులు, కామినేని అశోక్, ప్రగడ మోహన్ మరియు ఆలయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

మనుబోలులో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర:- మనుబోలు : మనుబోలు లోని అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఆయన రాజ్యాంగం రచించి అనగారిన వర్గాలకు అండగా నిలిచారని ఆయన అడుగుజాడల్లో ప్రతి బడుగు బలహీన వర్గాలు ముందుకు సాగాలన్నారు. మహనేత ఆశయాలను ప్రతి కొనసా గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపటి కిరణ్, బండ్ల హరి, చింతల వెంకటేశ్వర్లు, పరిమళ శివరామ్, మల్లికార్జున,పురందర్, కృపానంద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి) మొదటి విడతగా 633మందికి పట్టాలను సీఎం చంద్రబాబు నాయుడు ద్వారా వర్చువల్ గా అందించాము.రెండో విడతగా నేడు 134 మందికిపట్టాలనుఅందిస్తున్నాము నెల్లూరులో 5వేల మందికి ఇళ్ల పట్టాలను, నూతన ఇళ్లను మంజూరు చేయాలని టార్గెట్ గా పెట్టుకున్నాం అని మంత్రి నారాయణ ఉన్నారు పేదల కష్టాలు నాకు తెలుసునేను కూడా పూరిగుడిసెలోనే పుట్టి పెరిగానునెల్లూరులోనే 53, 54 డివిజన్లను నెంబర్1 గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని మంత్రి నారాయణ అన్నారు. తమ కలను సాకారం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి నారాయణ కు ఘనంగా స్వాగతం పలికిన 53,54 డివిజన్ ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు-కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) ఆ గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను అధ్యయనం చేసి, మొదటి చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనీసం 60శాతం మేర ఆ గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కరించాలనే లక్ష్యం నిర్దేశించుకుని పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కానాఫరెన్సులో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, జిల్లా వ్యవసాయాధికారి సత్యవేణి, మార్క్‌ఫెడ్‌డిఎంపవన్‌కుమార్,ఇంటిలిజెన్స్‌సిఐనరసింహారావు, సివిల్ సప్లయిస్ అధికారులు లీలారాణి, అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి: సిపిఐ

(మొదటి పేజీ తరువాయి) రాజ్యాంగం పైన నేరుగా దాడి చేయడం క్షమించ రాని నేరమని దీన్ని ప్రజలంతా ఏకమై బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన కుటుంబాన్ని సైతం తృణప్రాయంగా త్యాగం చేయడంద్వారానేరాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో మన సమాజానికి అందించగలిగారని ఆయన ఆశయాల సాధన కోసం సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానే రిజర్వేషన్ ఫలాలు ఇవాళ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉద్యోగాలు సంపాదించి ఉన్నత స్థాయిలో ఉన్నతంగా బతుకుతున్నారని అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగాన్నికాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు హితవు పలికారు పై కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలామోహన్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుది విజయ్ కుమార్ తల్లు శీనయ్యలు పాల్గొన్నారు

అంబేద్కర్ కు ఘన నివాళి

విశాలాంధ్ర -ఉలవపాడు :భారత రాజ్యాంగ నిర్మాత దళిత, బడుగు బలహీనవర్గాలు అగ్రవర్ణాల పేదలు మరియు స్త్రీ హక్కు యొక్క వికాసానికి పాటుబడిన మహనేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి మండలం కేంద్రమైన ఉలవపాడు నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయడం జరిగినది.

సర్టిఫికెట్ పోయినది

ఆమారి స్రవంతి D/o మస్తానయ్య అను నాయొక్క టెన్త్ క్లాస్ మార్క్ లిస్ట్ ముత్తుకూరు నుండి పైనాపురం గ్రామానికి బైక్ పై వస్తుంటే ఏపీ జెన్కో మెయిన్ గేట్ రోడ్డులో పోయింది. కనుక ఈ మార్క్ లిస్ట్ ఎవరికైనా దొరికినచో కింది నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయగలరు. అడ్రస్: ఆమారి స్రవంతి D/o మస్తానయ్య దిబ్బమీద హరిజనవాడ, పైనాపురం (గ్రా), ముత్తుకూరు (మం), నెల్లూరు జిల్లా.

ఫోన్: 8008317692, 9093549243

CHANGE OF NAME

I, **VENKATA SOWJANYA NADENDLA** (Old Name), W/o. **BEJAWADA PRABHAKAR**, resident of D.No.1-10, Darakanipadu village, Gudluru Mandal, Sri Potti Sri Ramulu Nellore District - 523281, Andhra Pradesh. I have changed my name as **VENKATA SOWJANYA BEJAWADA** (New Name), W/o. **BEJAWADA PRABHAKAR**, Hereafter my name is known as **VENKATA SOWJANYA BEJAWADA** (New Name) W/o. **BEJAWADA PRABHAKAR**.

నేడు ఎస్టీయు జిల్లా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : 79వ ఎస్ టి యు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం ఆదివారం అనగా నేటి ఉదయం 10 గంటలకు నెల్లూరులోని సంతపేటలో గల రామకోటయ్య భవన్ (సిపిఐ కార్యాలయం)లో జరుగుతోందని ఈ సమావేశంలో ఎస్టియు రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారు కావున జిల్లాలోని ఎస్టియు సభ్యులందరూ తప్పక ఈ సమావేశానికి హాజరు కావాలని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి కట్టమూడి నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు.

లింగసముద్రంలో అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-లింగసముద్రం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని, మండల కేంద్రమైన లింగసముద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి రాఘవులు, మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాలకోటయ్య, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షఫీ, లింగసముద్రం మాజీ సర్పంచ్ ఉమ్మిడిశెట్టి నాగేశ్వరరావు, మద్దు బాలు, అత్తింటి ప్రసాదు, తాడిగట్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కొండా తిరుపాలు, చేగు నాగయ్య, పూరిమిట్ల తిరుపతి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన అంబేద్కర్ పోరాట సమితి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణం బస్టాండ్ సెంటర్లో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 69 వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి అరుంధతీయ పాలెం అంబేద్కర్ పోరాట సమితి సభ్యులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పోరాట సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రజల దృష్టిలో మానవతా మూర్తిగా గర్వించదగ్గ మహోన్నత వ్యక్తిగా ప్రజల మన్ననలు పొందుతూ, అందరికీ స్ఫూర్తినిస్తూ ఆయన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతీయ పాళెం పోరాట సమితి సభ్యులు తోడేటి సుబ్రహ్మణ్యం, ఎన్. ఆర్. ఐ మీరా మొహిద్దీన్,తాటిపర్తి పెంచలయ్య, దండు ప్రవీణ్, కోడూరు భార్గవ్, కోడూరు నవీన్, మస్తాన్,గద్దం దిలీప్, మాతంగి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి ప్రదాత డా బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ వెంగళరావు నగర్‌లో ఎన్సిసి క్యాడెట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు వర్గంలో జన్మించి అచంచలమైన ఆత్మవిశ్వాసంతో స్వయం కృషితో ఉన్నత విద్యనభ్యసించి ప్రపంచ మేధావిగా ఎదిగిన మానవతా మూర్తి అని అన్నారు. ప్రజలందరి కోసం త్యాగం చేసిన మహనీయుడని,వారి అడుగుజాడల్లో విద్యార్థులు బాల్యం నుంచే ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని వారి అడుగుజాడల్లో యువత నడిచినప్పుడే వారికి నిజమైన ఘన నివాళి అని అన్నారు.

ఎయిడ్స్‌పై ముందస్తు జాగ్రత్త అవసరం

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలంలోని నరుకూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని శని వారం డాక్టర్ ఖాదరవల్లి సందర్శించారు. ఈ సంద ర్భంగా ఇందిరమ్మ కాలనీ జానవారి పాలెంలోని ఎన్‌సిడిసిడి 4.0 సర్వేను, ఇతర ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఎయిడ్స్ గురించి కూడా అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గు జ్వరం వస్తే, కచ్చితంగా కఫాన్ని చెక్ చేపించాలని తెలిపారు. టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం పో ఆర్డినేటర్ జి విజయ్ కుమార్, నరుకూరు ఆరోగ్య సిబ్బంది సిహెచ్‌ఓ వి లహరి, ఏఎన్ఎం డి ప్రశాంతి,ఆశ కార్యకర్త కె విజయలక్ష్మి పాల్గొన్నారు.

నిత్య అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శ్రీవార్ల నిత్యాన్నదాన పథకమునకు నెల్లూరు జెడ్ పి కాలనీ వాస్తవ్యులు మలిశెట్టి కాంతమ్మ మరియు మలిశెట్టి శ్రీలతల జ్ఞాపకార్థం మలిశెట్టి పాపయ్య శ్రీవార్ల నిత్యాన్నదాన పథకమునకు రెండులక్షల రూపాయల విరాళాన్ని కార్యనిర్వహణా ధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డికి అందజేయడం జరిగింది.వారికి ఆలయ మర్యాదలతో శ్రీవార్ల దర్శన ము మరియు ప్రసాదములు అంద జేశారు.

పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-లింగసముద్రం: లింగసముద్రం మండలం మేదరమెట్లపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించబోయే పంచాయితీ కార్యాలయ భవనానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు శనివారం శంకుస్థాపన చేశారు. 32 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధులతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు, అధికారులు ముందుగా ఘనస్వాగతం పలికారు. నాగేశ్వరరావు గారు మొదటి ఇటుక పేర్చి, కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లె సీమల్లో అభివృద్ధి జోరుగా సాగుతుందని చెప్పారు. గత వైసిపి హయాంలో గ్రామాల పరిస్థితి దారుణంగా ఉండేదని, కనీసం తట్ట మట్టి కూడా పోసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. వీధిలైట్లు మార్చడానికి కూడా డబ్బులు లేనివిధంగా, పంచాయతీ ఖాతాలు నిధులన్నీ పక్కదారి మళ్లించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు విడుదల చేయగా, గ్రామాల్లో సిసి రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ 17 నెలల కాలంలో ప్రతి మండలంలో మూడు కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయని, మండలానికి తాగునీరు మరో రెండు కోట్లు చొప్పున నిధులు విడుదలయ్యాయని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు. పంచాయతీలకు వస్తున్న నిధులలో, ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్ట శ్రీనివాస్ పంచాయతి రా డి ఈ చంద్రమౌళి, ఎన్ఆర్జిఎస్ ఇన్చార్జ్ ఏపిడి బాబురావు పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి భాస్కరరావు, గ్రామ సర్పంచ్ మాధవి, పార్టీ నాయకులు శ్రీనివాసులు, గొర్రెపాటి మల్లికార్జున షేక్ మౌలాలి పొంతగాని ఆదిశేషయ్య, యం. వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ భాష, షేక్ ఖాజావలి చిట్టాపత్తిన సోమయ్య, మర్లపాటి ప్రసాద్ రావు, గనిపినేని వినీత్, సోంపల్లి మనోహర్, మద్దెల రామారావు, గొర్రెపాటి సాంబయ్య, సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ రఫీ, కరిముల్లా, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, కంకణాల సుబ్బు నాయుడు గాలంకి ప్రసాద్, నాగేశ్వరరావు అల్లం సుబ్బారావు, బాసం ప్రసాద్ మరియు కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - మర్రిపాడు: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 350 మంది విద్యార్థులకు సాహో ఫౌండేషన్ మర్రిపాడు వారి సహకారంతో ఇంగ్లీష్ విషయ నిపుణుడు ఉమామహేశ్వరరావుచే విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొందించబడ్డ ఇంగ్లీషు మెటీరియల్ ను మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిష్ బిట్ సాఫ్ట్వేర్ కంపెనీ అధినేత,సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడవల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయి అని,అత్యుత్తమ మార్కుల సాధన కోసం స్టడీ మెటీరియల్ ను సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొందించి మండలంలోని అందరు విద్యార్థులకు అందించారు. విద్యార్థులు ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య మాట్లాడుతూ మండలంలో విద్యా సంబంధిత కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి,కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవీంద్ర,స్టడీ మెటీరియల్ రూపకర్త ఉమామహేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్,మండలంలోని అన్ని పాఠశాలల ఇంగ్లీషు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: వర్షాల నేపథ్యంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని మలిదేవి బ్రిడ్జిపై గుంతలు ఏర్పడి వాహన దారులు ఇబ్బంది పడుతున్నారని, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి దృష్టికి తీసుకెళ్లగా, చైర్పర్సన్ వెంటనే స్పందించి కమిషనర్ తో మాట్లాడి బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ జేసిబి ద్వారా రోడ్డును తాత్కాలిక మరమ్మతులు చేయడమైనదని, చైర్పర్సన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ డి.బాలకృష్ణ, వైస్ చైర్మన్ ఎరటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు భూసార పరీక్షా ఫలితాలపైన అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల జిల్లా వనరులు కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో మారుతి దేవి ఏడిఏ,డిఆర్ సి వారు మరియు కెవికె అనిషా శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారు రైతులకు భూసార పరీక్ష మరియు మట్టి నమూనాల పరీక్షలు సేకరణ విధాన ము మరియు భూసార పరీక్ష ఫలి తాల పైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైతులు భూసార పరీక్ష ఫలితాల కార్డులో నమోదు చేసిన మోతాదుల్లో సేంద్రియ ఎరువులతో పాటు రసాయనిక ఎరువుల మోతాదును తప్పనిసరిగా పాటించి ఆ మేరకు ఎరువుల వాడిన మంచి దిగుబడులను సాధిం చవచ్చునన్నారు పశువుల ఎరువులను వ్యవసాయ శాఖ వారు అందించే పచ్చిరొట్ట ఎరువులు గాని లేదా పిఎండిఎస్ కిట్టులు ద్వారా మంచి దిగుబడులు సాధిం చవచ్చునని మరియు నేల ఆరోగ్యా న్ని కాపాడుకోవచ్చని తెలియజేసారు.

అంగనవాడిని తనిఖీ చేసిన సిడిపిఓ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని తెలుగు రాయిపురం, నూకనపల్లి గ్రామాల్లో అంగన్వాడి కేంద్రా లను శనివారం రాపూరు సిపిడిఓ సునంద ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడి సిబ్బందితో మాట్లాడుతూ సకాలంలో విధులు నిర్వహించాలని, ఆన్లైన్లో వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని, గర్భిణీలకు పౌష్టి ాహారం అందించాలని తెలిపారు. ఈ తనిఖీలో సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఉన్నారు.

గోమాతని దానం చేసిన బిజెపి నాయకుడు

విశాలాంధ్ర-వరికుంట పాడు వరికుంటపాడు మండ లం తిమ్మారెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు కోనేపల్లి అరుణ రెడ్డి తండ్రి మాలకొండయ్య గోమాతని ఐదుసార్లు దానం ఇవ్వటం గొప్ప విషయంగా చెప్పుకో వొచ్చును, ఈ రోజు ఉదయం విరువూరు గ్రామ వాస్తవ్యులు గడ్డం హాజరత్ రెడ్డి (లేట్)గడ్డం సుధాకర్ రెడ్డి, గడ్డం వెంగళరెడ్డి లు గోమాత ను పై వారు ఇంటికి తీసుకురావటం జరిగింది.కోనేపల్లి అరుణారెడ్డి ఐదుసార్లు గోదానం చేయటం ఎంతో గర్వించదగ్గ విషయం అని గడ్డం సుధాకర్ రెడ్డి కొనియా డారు. గ్రామాలలో ఇలాంటివి చాలా అరుదుగా జరుగుతుంటాయి ఏవిధమైన పైకము ఆశించకుండా ఇవ్వటం గొప్ప విషయం అని సుధాకర్ రెడ్డి తెలిపారు.

కోలనుకుదురులో ఎమ్మెల్యే సోమిరెడ్డి పర్యటన

వరద బాధితులకు పరామర్శ - రైతులను అన్ని విధాల ఆదుకుంటాం: ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు మండలంలోని ముంపు ప్రాంతాలైన కొలనకుదురు, కట్టువపల్లి, బద్దెవోలు తదితర గ్రామాల్లో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు మండలాల్లోని అనేక గ్రామాలు సముద్రాలను తలపిస్తున్నాయిన్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో నాట్లు, నార్లు దెబ్బతిన్నా రైతులకు ఉచితంగా విత్తనాలు అందజేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని కోరామన్నారు.హైవే నుంచి కొలన కుదురు వెళ్లే మార్గాన్ని వరద ముంచెత్తి రాకపోకలు నిలిచిపోయాయి వెంకన్నపాళెం, బద్దెవోలు, పిడూరుపాళెం, కట్టువపల్లి, కొలనకుదురు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 3.2 కిలోమీటర్ నుంచి 5వ కిలోమీటర్ వరకు రోడ్డు ఎత్తును పెంచకపోతే భవిష్యత్తులోనూ సమస్యలు తప్పవని మండల నాయకులు చెబుతున్నారన్నారు. ముత్తుకూరు, చిల్లకూరు మండలాల మధ్య రాకపోకల కోసం కండలేరుపై కృష్ణపట్నం పోర్టు కోసం అప్పట్లో నవయుగ కంపెనీ కట్టిన బ్రిడ్జి కారణంగానూ నీటిపారుదలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. నీటి ప్రవాహానికి అనుగుణంగా కాకుండా సొంత డిజైన్ తో బ్రిడ్జి కట్టేయడంతో ఈ పరిస్థితి నెలకొందని కండలేరులో ప్రవాహం సాఫీగా సాగక ఊళ్లకు ఊళ్లు జలమయమై మనుషుల ప్రాణాలకే ముప్పు ఏర్పడుతోందన్నారు. ప్రజల అవసరాలు, ఇబ్బందులను పట్టించుకోకుండా ఒక ప్రణాళిక లేకుండా బ్రిడ్జి నిర్మించడం దురదృష్టకరమన్నారు. జలాశయం స్పిల్ వే నుంచి నీళ్లు వదిలితే పొదలకూరు మండలంలోని పర్వతాపురం, అంకుపల్లి ఎస్టీ కాలనీ, వావింటపర్తి గ్రామాలు మునిగిపోయే పరిస్థితి అక్కడ ప్రవాహం సాఫీగా సాగేందుకు రూ.92 కోట్లతో ప్రతిపాదనలు పంపివున్నామన్నారు. ఇవన్నీ అత్యవసరమైన పనులు.జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు.మా సిఫార్సులుగా భావించకుండా ప్రజా ప్రయోజనాల నేపథ్యంలో అత్యవసరమైన పనులుగా చేపట్టాలన్నారు. ఈ భారీవర్షాల నేపథ్యంలో కండలేరుకు ఇన్ ఫ్లో 40 వేల క్యూసెక్కులు దాటివుంటే అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడేవి స్పిల్ వే షట్టర్లు ట్రయల్ రన్ చేయడం కోసం అధికారులు ఇబ్బంది పడ్డారన్నారు. నెల్లూరు నుంచి కలెక్టర్, ఆర్డీఓతో పాటు నా కుమారుడు రాజగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు హుటాహుటిన డ్యాం వద్దకు వెళ్లారు.జనరేటర్ పనిచేయకపోవడంతో పొదలకూరు నుంచి అత్యవసరం మా నాయకులే మరో జనరేటర్ తెప్పించారు. కండలేరులో ప్రవాహం పెరిగిన ప్రతిసారి తిరుమలమ్మపాళెం ప్రజలకు కష్టాలు తప్పడం లేదు బోటుపై రాకపోకలు సాగించాల్సి వస్తోందన్నారు. రైతులు, రైతు ప్రయోజనాలు, ఇరిగేషన్ వ్యవస్థ నిర్వహణ తదితర అంశాలను వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా విస్మరించారు. ఈయన వెంతాహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో జలజాక్షి, ఆర్ఐ అరుణ్ తేజ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాయక్, హౌసింగ్ ఎఈ శరత్ కుమార్, విద్యుత్ ఏఈ అనిల్ కుమార్, పంచాయతీరాజ్ విజయ భాస్కర్, ఏవో వెంకట కృష్ణయ్య నాయకులు: ఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య ,వద్దినేని మస్తాన్ నాయుడు, మధు నాయుడు, నందగోపాల్ రెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, వెడిచర్ల వెంకటరమణారెడ్డి, హనుమంతు నాయుడు, లక్ష్మయ్య, ఎంత్రపాటి మహేంద్ర, మల్లికార్జున్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, సానే వెంకటరమణయ్య, రాజేంద్ర రెడ్డి, అల్లా బాషా, శివుడు రాజా, జితేంద్ర, ఎస్సై రాకేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర- కలువాయి : శుక్రవారం విశాలాంధ్ర జాతీయ పత్రికలో ప్రచురితమై మురుగునీరు తాగాల్సిందేనా అనే వార్త కథనానికి ఇన్చార్జి ఆర్డబ్ల్యుసిఏఈ ఆంజనేయులు స్పందించి సంబంధిత పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీ అధికారులు శనివారం గేటు వాల్ గుంటలోని ఉన్న మురుగునీరును టెస్ట్ చేయించి, పంచాయతీ సిబ్బందితో మురుగునీరును తొలగించారు. గ్రామ ప్రజలు విశాలాంధ్రకి కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం

మేయర్ పి. స్రవంతి జయవర్ధన్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ తెలిపారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని విఆర్సి కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భారత దేశపు జాతీయ నాయకులలో అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తిగా నిలిచి పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేక చట్టాల రూపకల్పనతో వారి అభ్యున్నతికి కృషి చేశారని వివరించారు. భారతదేశంలో బడుగు బలహీనవర్గాల ఆనాటి దుస్థితిని గమనించిన అంబేద్కర్ వారి అభ్యున్నతికి రాజ్యాంగంలో ఎన్నో ప్రత్యేక హక్కులను కల్పించారన్నారు. కులమతాలకు అతీతంగా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంవల్లే భారతదేశం నేటికీ ఐక్యంగా నిలబడగలిగిందన్నారు.

గండికోట"కు బొల్లిముంత పురస్కారం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ, తెలుగు భాష, సంస్కృతి, చరిత్రను పిల్లలకి విశదీకరిస్తూ,కథలు, కృత్యాలతో ఆలోచింపజేస్తూ, గ్రంథాలయ పుస్తకాలను చేరువ చేస్తున్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు,సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్ బొల్లి ముంత పురస్కారం అందుకున్నారు.తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక,సంస్కృతి సమితి నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్, అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు నారిశెట్టి వెంకట కృష్ణారావు గండికోటకు బొల్లి ముంత శివరామ కృష్ణారావు పురస్కారాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ నిర్వాహకులు చందు సుబ్బారావు మాట్లాడుతూ పిల్లలకు శతక పోటీలు నిర్వహించడమే కాకుండా,తెలుగు కవులు రచయితల జయంతులు నిర్వహిస్తూ, మాతృభాష మాధుర్యాన్ని తెలియజేస్తూ తర్వాత తరాలకు వారసత్వంగా అందించడంలో విశేష కృషి చేస్తున్నారన్నారు. “దేశ భాష లందు తెలుగు లెస్స" అన్న శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులలో ఒకరైన తెనాలి రామకృష్ణుడు కళాక్షేత్రంలో ఈ పురస్కారం అందుకోవటం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ పురస్కారం అందుకున్న గండికోట ను ఎంఈఓలు ఎం.దిలీప్ కుమార్, పి.వి.రత్నం, సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

జూనియర్ కాలేజీలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ వై విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ బాల్యం విద్యాభ్యాసం గురించి విద్యార్థి విద్యార్థి విద్యార్థులకు వివరించారు అనంతరం ఎన్ సి సి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలం దాచూరు ముక్కుతిప్ప వద్ద రాపూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం. పెంచలకోన నుండి నెల్లూరు వైపు వెళ్తు ఎదురుగా వచ్చిన కారును తప్పించబోయి రోడ్డు క్రిందకు దిగి బురదలో ఆర్టీసీ బస్సు.బురదలో ఇరుక్కుపోయింది. డ్రైవర్ చాక చక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. దీంతో బస్సులోని ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

18వ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలం మంగళూరు గ్రామంలో మాస్ క్యాంపెయిన్ ద్వారా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం ఇస్తూ శనివారం ప్రచారం నిర్వహించారు. ఆశ వర్కర్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ,నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారు బోయిన రాజా మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎన్ మధుసూదనమ్మ,ఆశ వర్కర్లు వజ్రమ్మ, విజయమ్మ, హేమ,కందిపాటి రమణమ్మ, సౌజన్య,మాచర్ల రాజయ్య, చింత రామసుబ్బయ్య,జానకి తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న గుండె వ్యాధులు

-డా.విఘ్నచరణ్, మెడికవర్ హాస్పిటల్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారతదేశంలో హృదయ సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతూ మరణాల్లో ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 5%-శాతం మంది పెద్దలు గుండె సంబంధిత సమస్యలను అనుభవిస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా తీర ప్రాంత నెల్లూరు, ప్రకాశం, గుంటూరు వంటి జిల్లాల్లో వాల్వ్ వ్యాధులు, బ్లాకేజీలు ఇన్ఫెక్షన్ తర్వాత వచ్చే గుండె సమస్యలు గణనీయంగా పెరుగుతున్నాయి.ఈ వృద్ధిలో అత్యంత ఆందోళనకర లక్షణాలు ప్రారంభంలో చాలా నిశ్శబ్దంగా ఉండటం. గ్రామీణ దక్షిణ భారతదేశంలో గుండె సంబంధిత మరణాల్లో దాదాపు 30% కేసులు లక్షణాల్ని నిర్లక్ష్యం చేయడం వల్లనే సంభవిస్తున్నాయని కార్డియాక్ నిపుణులు చెబుతున్నారు. ఉబ్బసం, కాళ్ల వాపు, హృదయ స్పందనలు అసహజంగా ఉండటం, పనులు చేసేటప్పుడు త్వరగా అలసి పోవడం మొదట్లో పెద్ద సమస్యలా అనిపించక పోవచ్చు. ఈ లక్షణాలు పని ఒత్తిడి, వయస్సు పెరుగుదల లేదా శరీర బలహీనతలా కనిపిస్తాయి. కానీ ఈ చిన్న సంకేతాలే గుండె వ్యాధులమొదటి అడుగులు.ఇటీవలి కాలంలో నెల్లూరు సమీపంలోని 48 ఏళ్ల వ్యక్తి విషయంలో ఇదే జరిగింది. తక్కువ శ్రమకే అలసట పెరుగుతున్నా పట్టించుకోలేదు. చివరకు మెట్లెక్కడమే కష్టంగా మారినప్పుడు కుటుంబ సభ్యుల ఒత్తిడితో హాస్పిటల్‌కు వెళ్లాడు. పరీక్షల్లో తీవ్ర మైట్రల్ వాల్వ్ వ్యాధి బయటపడింది చిన్ననాటి గొంతు ఇన్ఫెక్షన్లు సరైన సమయంలో చికిత్స కాకపోతే ఏర్పడే ప్రమాదాలలో ఇదొక్కటే. శస్త్రచికిత్స సమయానికి చేయడంతో అతను కొద్ది వారాల్లోనే పూర్తిగా కోలుకున్నాడు.ఈ సంఘటన ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది.గుండె వ్యాధులు పెద్దగా కనిపించకపోయినా, వాటి ప్రభావం మాత్రం తీవ్రమై ఉంటుంది.“గుండె వ్యాధులు చాలా సంవత్సరాలు శరీరంలో నిశ్శబ్దంగా పెరుగుతుంటాయి. రోగులు ఉబ్బసం స్పష్టంగా అనిపించే సమయానికి గుండె ఇప్పటికే ఒత్తిడిలోకి వెళ్లిపోయి ఉంటుంది. సమస్యను ముందుగా గుర్తిస్తే చికిత్స ఎప్పుడూ సులభం, ప్రమాదాలు తక్కువ."వైద్య నిపుణులు 35 ఏళ్ల పై వయస్సు గలవారు ప్రత్యేకించి రక్తపోటు, షుగర్, ఎక్కువసేపు కూర్చునే జీవనశైలి, చిన్నపాటి గొంతు ఇన్ఫెక్షన్ల చరిత్ర లేదా కుటుంబంలో గుండె వ్యాధులు ఉన్నవారుతప్పనిసరిగా రొటీన్ హార్ట్ చెకప్స్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. సాధా ఈకో, ఈసీజీ వంటి ప్రాథమిక పరీక్షలతోనే చాలా వ్యాధులను ప్రమాద దశకు ముందే గుర్తించడం పూర్తిగా సాధ్యం అవుతుందని డాక్టర్ విఘ్న చరణ్ తెలిపారు.